## సామూహిక అక్షరాభ్యాసం

కథలాపూర్/మేడిపల్లి, జూన్ 23: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో విద్యార్థులకు సోమవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ముందుగా సరస్వతి పూజ చేశారు. అనంతరం విద్యార్థులతో అక్షరాలు దిద్దించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రాజేశ్, ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంఈవో శ్రీనివాస్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం అర్జున్, మాజీ సర్పంచ్ కంటె నీరజ, హెచ్ఎంలు పద్మశ్రీ, సుధాకర్, సీఆర్పీ రాజేందర్ ఉన్నారు. అలాగే మేడిపల్లి మండలం కొండాపూర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో లక్ష్మీనర్సయ్య చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఇక్కడ ఏపీసీ చైర్మన్ లక్ష్మి, కాంప్లెక్స్ హెచ్ఎం అబ్దుల్ అహ్మద్, హెచ్ఎం వేణుగోపాల్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

కోరుట్ల రూరల్, జూన్ 23: బీడీ కార్మికుల పిల్లలకు ప్రభుత్వం అందజేసే ఉపకార వేతనాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ ఆర్ మధుకర్ సోమవారం ఒక ప్రటకనలో పేర్కొన్నారు. పదో తరగతిలోపు విద్యార్థులు ఆగస్టు 31లోగా, ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులు అక్టోబర్ 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd, Metpally Branch, Dist Jagityal** agreed to accord Loan to **Alleshwaram Srinivas** S/o Hanmandlu, Age 56 Yrs, Occ:Business, R/o H.No.13-76, Rudrangi Village & Mandal, Rajanna Siricilla Dist mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

All that the Tin Shed roof house with open place bearing Grama panchayathi door No.20-57/5/1/A(Part), Survey No.437, having plinth area: 150 Square feets, in land admeasuring total area **164.66 Square Yards (or) 138.31 Square Meters,** within the boundaries mentioned below, situated at Rudrangi Village & Mandal in Rajanna Siricilla District, within the limits of Gramapanchayathi Rudrangi and under the Jurisdiction of Sub-District registration Vemulawada and District registration Karimnagar

**BOUNDED BY: East ::** Open place of Kodimyala Sathaiah & Road, **West ::** House with open place of Padala Prabhakar, **North ::**Road, **South ::** Open place of Thummanapelli Laxmi Part of H.No.20-57/5/1/A

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409



మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్, అధికారులు, పోలీస్ సిబ్బంది

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- కలెక్టర్ సత్యప్రసాద్
- మత్తుకు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు
- ఎస్పీ అశోక్ కుమార్
- డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సులు

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 23: ప్రతిఒక్కరూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని కలెక్టర్ సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్‌కుమార్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరం గా ఉండాలన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, వారం పాటు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎస్పీ భీంరావు, డీఎస్పీ రఘుచందర్, ఆర్ఐలు కిరణ్‌కుమార్, వేణు, సైదులు, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్‌అలీఖాన్, కరుణాకర్ ఉన్నారు.

### మానస హైస్కూల్‌లో..

జిల్లా కేంద్రంలోని మానస హైస్కూల్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సహకారం అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇక్కడ డీఎస్పీ రఘుచందర్, సీఐ కరుణాకర్, ట్రాఫి క్ ఎస్ఐ మల్లేశం, పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ రావు, స్కూల్ ప్రిన్సిపాల్ రజిత ఉన్నారు.

మెట్‌పల్లి/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్, జూన్ 23: మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండ ల కేంద్రాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలతోపాటు మల్లాపూర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై సీఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించారు. ఇక్కడ ఎస్ఐలు కిరణ్‌కుమార్, రాజు ఇన్‌చార్జి ఎస్ఐ రాజునాయక్, ప్రిన్సిపాల్స్ సంజీవ్, భూ మేశ్వర్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

సారంగాపూర్, జూన్ 23: బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి గ్రామంలోని అక్షర పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు ఎస్ఐ కుమారస్వామి అవగాహన కల్పించారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ధర్మపురి, జూన్23: డ్రగ్స్ నిర్మూలనపై సోమవారం మగ్గిడి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు సీఐ రాంనర్సింహారెడ్డి అవగాహన కల్పించారు. గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఇక్కడ ఎస్ఐ ఉదయ్‌కుమార్ ఉన్నారు.

మల్యాల, జూన్ 23: మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలపై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మల్యా ల సీఐ నీలం రవి అవగాహన కల్పించారు. విద్యార్థులు కష్టపడి చదివి, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ మోతె శివరామకృష్ణ, ఎస్ఐ నరేశ్‌కుమార్, అధ్యాపకులు ఉన్నారు.

కొడిమ్యాల, జూన్ 23: మండల కేం ద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు ప్రిన్సిపాల్ వేణు అవగాహన కల్పించారు. ఇక్కడ అధ్యాపకులు భాస్కర్, తిరుపతి, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

కోరుట్ల రూరల్, జూన్ 23: పట్టణంలోని పీఆర్‌బీఎం జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై కోరుట్ల సీఐ సురేశ్‌బాబు అవగాహన కల్పించారు. పట్టణాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దుదామంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.



జిల్లా పోలీస్ కార్యాలయంలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

# అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

- కలెక్టర్ సత్యప్రసాద్
- ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

జగిత్యాల/జగిత్యాల రూరల్, జూన్ 23: ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి.. క్షేత్రస్థాయిలో వెంటవెంటనే పరిష్కరించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమస్యల పరిష్కారం కోసం వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఇక్కడి వస్తున్నారని.. వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. కాగా, ప్రజావాణికి మొత్తం 61ఫిర్యాదులు, వినతులు వచ్చాయని తెలిపారు. ఇక్కడ జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీవో జీవాకర్‌రెడ్డి ఉన్నారు.





ప్రజావాణిలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత

### బకాయిలు చెల్లించండి

బెస్ట్ అవైలబుల్ స్కూళ్లకు చెందిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వెల్గటూర్ మండలం రాజారాంపల్లి గ్రామ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రాజారాంపల్లిలోని అక్షర పాఠశాలలో చదువుతున్న తమ పిల్లలను యాజమాన్యం విద్యార్థులను తిరిగి పంపించిందని ఆవేదన చెందారు. ఇప్పటికైనా బకాయిలు విడుదల చేసి, విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని కోరారు.



### కిరాయి ఇస్తలేదని పురుగుల మందుతో నిరసన

తనకు రావాల్సిన కిరాయి డబ్బులు ఇస్తలేదని విసిగిపోయిన టాక్సీ డ్రైవర్ పురుగుల మందుతో నిరసన తెలిపాడు. తన టాటా ఏస్ వాహనంలో 15రోజుల పాటు పొలాస గ్రామానికి చెందిన ముత్యాల మల్లేశం (ఏఈవో) కర్బూజ తోటకు కూలీలను తీసుకెళ్లగా, ఇందుకు సంబంధించిన కిరాయి రూ.30వేలు ఇవ్వడం లేదని బుగ్గారం మండలం వెల్గొండకు చెందిన టాక్సీ డ్రైవర్ గోవిందుల కొమురెల్లి ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ క్రమంలో తనకు న్యాయం చేయాలంటూ పురుగుల మందు తాగేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు.

### జారిపడ్డ ఏఎస్ఐ

కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణికి జగిత్యాల టౌన్ ఏఎస్ఐ ఎండీ అజీమోద్దీన్ పిటిషన్ తీసుకుని వస్తుండగా మెట్లపై కాలు జారి పడడంతో తీవ్రంగా గాయపడ్డారు. దీంతో స్థానిక సిబ్బంది ఆయనను వెంటనే చికిత్స కోసం జిల్లా దవాఖానకు తరలించారు. ఎక్స్‌రే తీయగా, కాలికి సంబంధించి బాల్ వద్ద బొక్క విరగడంతో చికిత్స కోసం ప్రైవేట్ దవాఖానకు తరలించారు.



గాయపడిన జగిత్యాల టౌన్ ఏఎస్ఐ

## నీటి సరఫరా నిలిపివేత

మెట్‌పల్లిటౌన్, జూన్ 23: మెట్‌పల్లి పట్టణానికి మంగళ, బుధవారం రెండు రోజులు మిషన్ భగీరథ నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మోహన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెంకట్రావుపేట శివారులో లీకవుతున్న మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులు చేపట్టామన్నారు. ఫలితంగా రెండు రోజుల పాటు పట్టణానికి నీటి సరఫరా జరగదని, ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

# జోరుగా రేషన్ బియ్యం దందా



మెట్‌పల్లి ఎంఎల్ఎస్ పాయింట్ గిడ్డంగిలో పట్టుబడ్డ రేషన్ బియ్యం

మారుతీనగర్, జూన్ 23: మెట్‌పల్లి ప్రాంతంలో రేషన్ బియ్యం దందా జోరుగా సాగుతున్నది. పేదల కడుపు నిండా అన్నం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం కిలో బియ్యానికి రూ.30 నుంచి రూ.40 ఖర్చు చేసి రేషన్ షాపుల ద్వారా అందిస్తుండగా, లబ్ధిదారుల నుంచి అక్రమార్కుల చేతికి వెళ్తున్నది. గుట్టుగా బహిరంగ మార్కెట్‌కు తరలిపోతున్నది. బియ్యం తినని వారికి డబ్బులు ఆశ చూపిస్తూ, దొడ్డ రకానికి కిలోకు రూ.10, సన్న రకానికి రూ.20 చొప్పున చెల్లిస్తూ పెద్ద మొత్తంలో సేకరిస్తూ కొందరు పౌల్ట్రీ ఫామ్‌లకు అందిస్తుండగా, మరికొందరు ఇతర రాష్ర్టాలకు ఎగుమతి చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మెట్‌పల్లి మండలాలు, పట్టణాల్లో దందా ఎక్కువగా జరుగుతున్నట్లు తెలుస్తుండగా, ఇప్పటికైనా పోలీసులు, సివిల్ సప్లయ్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేసి అక్రమార్కుల ఆటకట్టించాల్సిన అవసరం ఉన్నది.

## కలెక్టర్‌కు వినతి

జగిత్యాల, జూన్ 23: ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చే పెన్షన్‌కు కేంద్రం ఎసరుపెట్టకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యో గుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. కేంద్రం రూపొందించిన బిల్లును వెంటనే ఉపసంహరించుకోనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్ల గంగరాజం, ప్రధాన కార్యదర్శి రవీందర్, సభ్యులు ఉన్నారు.

## మినీ స్టేడియంలో 2కే రన్

జగిత్యాల, జూన్ 23: జిల్లా యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో సోమవారం మినీ స్టేడియంలో ఒలింపిక్ 2కే రన్ నిర్వహించారు. అదనపు కలెక్టర్ బీఎస్ లత 2కే రన్‌ను ప్రారంభించగా, విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, డీఈవో, జిల్లా ఒలింపిక్ కన్వీనర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఇక్కడ జిల్లా యువజన క్రీడల అధికారి రవి, పీఈటీలు, తదితరులు ఉన్నారు.

## 'మోడల్' విద్యార్థుల అవస్థలు



ఆర్టీసీ బస్సు ఎక్కేందుకు మోడల్‌స్కూల్ విద్యార్థినుల అవస్థలు

కోరుట్ల రూరల్, జూన్ 23: కల్లూరు శివారులోని మోడల్ స్కూల్‌కు ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులను నడిపించాలని సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పట్టణం నుంచి మోడల్ స్కూల్‌కు వెళ్లేందుకు ఒకే బస్సు ఉన్నది. దీంతో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉండడంతో బస్సు కిక్కిరిసిపోతున్నది. ఆర్టీసీ అధికారులకు ఈ విషయమై పలుమార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అదనపు బస్సులను కేటాయించాలని వారు కోరుతున్నారు.

## ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి



యాదవుల ఆత్మగౌరవసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కోరుట్ల రూరల్, జూన్ 23: హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 30న నిర్వహించే యాదవుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాంయాదవ్, జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని యాదవ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, జనాభా ప్రతిపాదికన యాదవులకు నామినేట్ పదవుల్లో స్థానం కల్పించాలని, రూ.10వేల కోట్లతో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. అనంతరం యాదవుల ఆత్మగౌరవ సభ పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఇక్కడ సంఘం ప్రతినిధులు గనవేని మల్లేశ్‌యాదవ్, చిన్నయ్య, రామాంజేయులు, రవి, శంకర్, గణేశ్, లింబాద్రి, సాగర్, మొండయ్య, రాజగంగరాం, మహేశ్, సంజీవ్, కొమురయ్య ఉన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి

జగిత్యాల, జూన్23: నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ, అర్బన్ మండలానికి చెందిన 126 మంది లబ్ధిదారులకు ₹45.27లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 98మందికి ₹98.11 లక్షల విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను సోమవారం ఆయన పంపిణీ చేశారు. ఇక్కడ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి, అడువల లక్ష్మణ్, తహసీల్దార్ రామ్మోహన్, తదితరులు ఉన్నారు.

## రోడ్డు పక్కన బాబు .. మేనమామకు అప్పగింత

కోరుట్ల రూరల్, జూన్ 23: పట్టణంలోని ప్రకాశం రోడ్డులో గల ఓ థియేటర్ సమీపంలో ఆదివారం రాత్రి ఓ బాబు రోడ్డు పక్కన ఉండగా, పోలీసులు అతడి మేనమామకు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని ప్రకాశంరోడ్డుకు చెందిన బురుద మారుతి–సుమలత దంపతులు సంతలో పాత బట్టలను విక్రయిస్తుంటారు. ఈ క్రమంలో మారుతి మూడేండ్ల కుమారుడు హరిని ఝాన్సీ రోడ్డులోని ఓ దుకాణం గద్దెపై కూర్చోబెట్టి ఆదివారం రాత్రి 8గంటలకు వెళ్లాడు. రాత్రి 11అయినా రాకపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. అదే సమయంలో మారుతి మద్యం తాగి బాబు కోసం వచ్చాడు. దీంతో స్థానికులు ఆయనను దేహశుద్ధి చేసేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకొని బాబును అతడి మేనమామ సాయికి అప్పగించారు.

## సారంగాపూర్ ఎస్ఐగా గీత

సారంగాపూర్, జూన్ 23: సారంగాపూర్ ఎస్ఐగా గీత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పని చేసిన ఎస్ఐ దత్తాద్రి జగిత్యాల డీసీఆర్‌బీకి బదిలీ కాగా, జగిత్యాల టౌన్ టూ ఎస్‌గా పని చేసిన గీత సారంగాపూర్‌కు బదిలీపై వచ్చారు. సోమవారం ఆమె విధుల్లో చేరగా, సిబ్బంది అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**PASSPORT LOST**

★ Chippa Naresh S/o.Chippa Rajesham H.No. 1-34, R/o. Sriramulapally, Koheda Mandal Karimnagar Dist. My Pass Port No. K1413328 Lost By Travelling at Sircilla old Busstand. If any one found Please Call : 9963710853

NTK-330349

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194





పార్కింగ్ రుసుం రసీదు



రుసుం వసూలు చేస్తున్న సిబ్బంది

## ఇష్టారాజ్యంగా పార్కింగ్ వసూళ్లు

ధర్మపురి, జూన్23: ధర్మపురిలో వాహనాల అనుమతి, పార్కింగ్ కోసం శ్రీ లక్ష్మీనరసింహ పార్కింగ్ సర్వీసెస్ పేరిట ఇష్టారాజ్యంగా వసూళ్లు చేస్తున్నారు. దీంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. 2025–26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఈ ఏడాది మార్చి 27న ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో అధికారులు వాహనాల పార్కింగ్ కోసం బహిరం వేలం నిర్వహించారు. ధర్మపురికి చెందిన ఓ వ్యక్తి ₹52.55లక్షలకు పార్కింగ్ వేలాన్ని దక్కించుకున్నారు. అయితే నిబంధనల ప్రకారం.. బస్సు/లారీ/ఐచర్ వ్యాన్‌కు ₹100, కారు, జీబుకు ₹50, ఆటో పార్కింగ్‌కు ₹30 మాత్రమే తీసుకోవాలి. కానీ గత 15రోజులుగా ₹10 అదనంగా వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా కారుకు ₹60, ఆటో పార్కింగ్‌కు ₹40వసూలు చేస్తున్నారు. ఇదేంటని భక్తులు ప్రశ్నిస్తే.. పార్కింగ్ సిబ్బంది దురుసుగానే ప్రవర్తిస్తున్నారు. వేములవాడ మాదిరిగా ధర్మపురిలో ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిందిపోయి.. అధికంగా వసూళ్లు చేయడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అంబారిపేటలో వైద్య పరీక్షలు

వెల్గటూర్, జూన్ 23: ఎండపల్లి మండలంలో అంబారిపేటలో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటిగ్రేటెడ్ పరీక్షలు చేశారు. ఏఎంసీ చైర్‌పర్సన్ గుండేటి గోపిక జితేందర్‌రెడ్డి, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ శిబిరాన్ని ప్రారంభించారు. టీబీ, లెప్రసీ, హెచ్ఐవీ, హైపర్ టెన్షన్, డయాబెటిస్‌కు సంబంధించి పరీక్షలు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఇక్కడ మండల వైద్యాధికారి పీ లవకుమార్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, మనోరమ, ఏఎన్ఎం బుచ్చమ్మ, విజయలక్ష్మి, మన్మోహన్, హెల్త్ అసిస్టెంట్ శీను, ఆశ కార్యకర్తలు విజయ, లక్ష్మి, ఎస్ లక్ష్మి, రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

## కానిస్టేబుల్‌పై దాడి.. కేసు

మల్లాపూర్, జూన్ 23: మద్యం మత్తులో ఇద్దరు యువకులు ఓ పోలీస్ కానిస్టేబుల్‌పై దాడి పాల్పడిన ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. ఆదివారం రాత్రి సమయంలో స్థానిక పోలీస్ సిబ్బంది నడికుడ శివారులో వాహనాల తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో మెట్‌పల్లి వైపు నుంచి ఖానాపూర్‌కు చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై వస్తుండగా.. పోలీస్ సిబ్బంది ఆపి డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు చేసే సమయంలో కానిస్టేబుల్‌పై దురుసుగా మాట్లాడి దాడికి పాల్పడ్డాడు. దీంతో అప్రమత్తమైన మిగతా వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గాయపడిన కానిస్టేబుల్‌ను చికిత్స కోసం మెట్‌పల్లిలోని ఓ దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై మెట్‌పల్లి సీఐ అనిల్‌కుమార్, ఎస్ఐ రాజు విచారణ చేపట్టారు. ఈ విషయమై ఎస్ఐని వివరణ కోరగా, కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## చదువుల తల్లికి చేయూత

ధర్మపురి, జూన్23: బీర్‌పూర్ గ్రామానికి చెందిన గుండ నందిని ట్రిపుల్ ఐటీ బాసరలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నది. నందినికి తల్లిదండ్రులు లేకపోవడంతో ఆమె విద్యాభ్యాసానికి అయ్యే ఖర్చు భరిస్తానని స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రామ్ (ఎస్ఏపీ) కన్వీనర్ డాగొల్లపెల్లి గణేశ్ ముందుకొచ్చారు. అలాగే నందినికి ఏడాదికి ₹ 15వేల చొప్పున ఐదేండ్లపాటు విద్యాభ్యాసానికి ఖర్చులు భరిస్తామని ఎన్నారైలు కొరిడె ఈశ్వర్, కొరిడె సాయి హామీఇచ్చారు. ఈ క్రమంలో సోమవారం ₹ 15వేలు ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో సంగనబట్ల సీతాలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. ఇక్కడ ఎస్ఏపీ కన్వీనర్ డా గొల్లపెల్లి గణేశ్, హెచ్ఎం పెంద్యాల మహేందర్, బీర్‌పూర్ పాఠశాల పీడీ మంజుల, తదితరులు ఉన్నారు.

## సర్కారు బడిలో తన కూతురును చేర్పించిన టీచర్



కొండాపూర్ ఎంపీపీఎస్‌లో తన కూతురుకు అడ్మిషన్ తీసుకుంటున్న ఉపాధ్యాయుడు న్యాలం వెంకటేశ్

మేడిపల్లి, జూన్ 23: కొండాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న న్యాలం వెంకటేశ్ సోమవారం తన కూతురును ఎంఈవో ఆకుల లక్ష్మీనర్సయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం అబ్దుల్ అహ్మద్ సమక్షంలో మూడో తరగతిలో చేర్పించారు. ప్రతి ఉపాధ్యాయుడు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినప్పుడే గ్రామస్తులకు సర్కారు బడులపై నమ్మకం కలుగుతుందని ఎంఈవో ఆకుల లక్ష్మీనర్సయ్య పేర్కొన్నారు. ఇక్కడ హెచ్ఎం వేణుగోపాల్, ఏపీసీ చైర్మన్ లక్ష్మి, ఉపాధ్యాయులు మల్లాల్‌రావు, వెంకటేశ్, నరేందర్, పవన్, రోజారాణి, సీఆర్పీ చింతకింది చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

## పాఠశాలకు టీవీ బహూకరణ

మేడిపల్లి, జూన్ 23: కట్లకుంట ఎస్సీ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సోమవారం శ్రీపతి శ్రీనివాస్ రూ.24వేల విలువైన ఎల్ఈడీ టీవీ, రూ.3వేల విలువైన పెన్ డ్రైవ్‌ను బహూకరించారు. ఇక్కడ మాజీ ఉపసర్పంచ్ నూతిపెల్లి శంకర్, నాయకులు శ్రీపతి దామోదర్, మునుగూరి రవీందర్, ఎడుమాల రాజేందర్‌రెడ్డి, నేరెళ్ల రామ్, పన్నాల రాజేందర్‌రెడ్డి, పిడిమల రంజిత్, తీపిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## యూనిట్ల పరిశీలన

జగిత్యాల రూరల్, జూన్ 23: మండలంలో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేసిన పలు యూనిట్లను సోమవారం ఏపీఎం ఓదెల గంగాధర్ పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూనిట్ల ఆదాయ వ్యాయాలు, మార్కెటింగ్, తదితర వివరాలపై ఆరా తీశారు. అలాగే అంతర్గాం, హస్నాబాద్, పొలాస, హైదర్‌పల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లో లక్‌పతి దీదీ యాప్ నమోదు, స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే వివరాలు తెలుసుకున్నారు. ఇక్కడ సీసీలు గంగారాం, రవీంర్, విద్యాసాగర్, మరియా, శ్రీనివాస్, మండల సమైఖ్య అధ్యక్షురాలు సత్తవ్వ, వీవోఏలు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు ఉన్నారు.

## మేధస్సు పదును పెట్టేందుకే పోటీలు

జగిత్యాల టౌన్, జూన్ 23: విద్యార్థుల మేదస్సు పదును పెట్టేందుకు ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ పోటీలు దోహదం చేస్తామని కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి ఇంటర్ చదువుతున్న విద్యార్థుల నుంచి ఇన్‌స్పైర్ అవార్డుల కోసం నామినేషన్ల స్వీకరణకు సంబంధించిన పోస్టర్‌ను డీఈవో కే రాముతో పోస్టర్లు ఆవిష్కరించారు. ఇక్కడ జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, జిల్లా కో ఆర్డినేటర్ సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు పెయింటింగ్

పెగడపల్లి, జూన్ 23: దోమలకుంట ప్రభుత్వ పాఠశాలకు పలువురు దాతల సహకారంతో సోమవారం పెయింటింగ్ పనులు చేపట్టారు. గ్రామానికి చెందిన డీఎంకే క్వాలిటీ కన్‌స్ట్రక్షన్ నిర్వాహకులు కొప్పుల సతీశ్, నాగుల మనోజ్, మహేశ్వర ట్రేడర్స్ మల్యాల ఎక్స్ రోడ్ ఆధ్వర్యంలో పెయింటింగ్ పనులు చేపట్టారు. అనంతరం వారు విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్ అందజేశారు. పెయింటింగ్ దాతలను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఇక్కడ హెచ్ఎం నాగరాజు, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ లత ఉన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారానికే గ్రీవెన్స్ డే

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 23: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే గ్రీవెన్స్ డేను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. ప్రజల నుంచి 12 అర్జీలు స్వీకరించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు.

## కలెక్టర్‌కు పెన్షనర్ల వినతి

కోరుట్ల రూరల్, జూన్ 23: కేంద్రం లోక్‌సభలో ఇటీవల ఆమోదించిన పెన్షన్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేసినట్లు కోరుట్ల డివిజన్ పెన్షనర్ల అధ్యక్షుడు పబ్బ శివానందం తెలిపారు. ఆయన వెంట కార్యదర్శి రాజమోహన్, కోశాధికారి లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి రాజయ్య, ఉపాధ్యక్షుడు ఎండీ సైఫొద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, సాబిత్ ఆలీ, సంఘ సభ్యులు ఉన్నారు.

## ఘనంగా ఒలింపిక్ దినోత్సవం

మెట్‌పల్లి, జూన్ 23: పట్టణంలో జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని సోమవారం క్రీడాకారులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అయ్యప్ప ఆలయం నుంచి బస్టాండ్ మీదుగా కూరగాయాల మార్కెట్, ప్రధాన రహదారుల వెంబడి టార్చ్ ర్యాలీని చేపట్టారు. ఇక్కడ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి, పీఈటీలు అశోక్, కార్తీక్, గంగాధర్ ఉన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

మెట్‌పల్లి, జూన్23: మెట్‌పల్లి పట్టణంలోని దీన్‌దయాళ్‌నగర్ ప్రాథమి కోన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు గంగసాగర్, రమేశ్‌రెడ్డి, రాజు చేతుల మీదుగా నోట్‌బుక్‌లు, స్టేషనరీని పంపిణీ చేశారు. 35మంది విద్యార్థులకు అందజేసినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఇక్కడ హెచ్ఎం వేణుగోపాల్, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్, సభ్యులు నరేశ్, రవితేజ, సునీల్, సతీశ్ తదితరులు ఉన్నారు.